**PACL లిమిటెడ్ విషయంలో – తరచుగా అడగబడే ప్రశ్నలు**

నేపథ్యం:

1. వివిధ కలెక్టివ్ ఇన్వెస్ట్మెంట్ స్కీముల (సిఐఎస్) ద్వారా సేకరించబడిన రూ. 49000 కోట్ల (సుమారు) మొత్తాన్ని సమకూర్చే/కూడగట్టే బాధ్యతను తీసుకున్నట్టు PACL లిమిటెడ్, (PACL) ప్రకటించింది. ఆగస్ట్ 22, 2014 తేదీ కలిగిన SEBI ఆదేశం చెప్పేది ఏమిటంటే PACL యొక్క పథకాలు CIS స్వభావాన్ని కలిగి ఉన్నాయి మరియు ఇతర విషయాలతో పాటుగా నిర్దేశించింది ఏమిటంటే తన కస్టమర్ల నుండి సేకరించబడి వారికి బాకీ ఉన్న డబ్బును ప్రతిఫలాలతో సహా మూడు నెలల కాలంలోగా వారికి తిరిగి చెల్లించాలి.

2. PACL దాని యొక్క ప్రమోటర్/డైరెక్టర్లు గౌరవనీయ సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎస్ఎటి) కు దాఖలు చేసుకోగా, అది వారి యొక్క అప్పీలులను కొట్టివేసింది మరియు SEBI యొక్క ఆదేశాన్ని సమర్థించింది. ఆగస్ట్ 14, 2015న జారీ చేయబడిన ఆదేశంతో అన్యాయం జరినట్టుగా భావించబడి, SAT యొక్క ఆదేశాలను తిరస్కరిస్తూ అన్ని అప్పీళ్ళు గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ముందు ఉంచడానికి ప్రాధాన్యత ఇవ్వబడింది.

3. PACL లిమిటెడ్ వెర్సస్ సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ అఫ్ ఇండియా (సివిల్ అప్పీల్ నంబర్. 13394/2015) మరియు సంబంధిత ఇతర విషయాలలో, ఫిబ్రవరి 02, 2016న గౌరవనీయ అత్యున్నత న్యాయస్థానం ద్వారా జారీ చేయబడిన ఆదేశం ప్రకారం PACL యొక్క కస్టమర్లకు వాపసు ఇచ్చేందుకు PACL యొక్క చట్టబద్ధమైన దస్తావేజులను స్వాధీనం చేసుకోవడానికి గౌరవనీయ శ్రీ. జస్టిస్ (రిటైర్డ్) ఆర్. ఎమ్. లోధా (భారతదేశం మాజీ ప్రధాన న్యాయమూర్తి) అధ్యక్షునిగా ఉన్న కమిటీకు అధికారమివ్వడం జరిగింది.

4. దీని ప్రకారం, PACL లిమిటెడ్ యొక్క వివిధ పథకాలలో పెట్టుబడిన పెట్టిన కస్టమర్లకు వారిక యొక్క వాస్తవికతను ధృవీకరించిన తరువాత రీఫండ్ చేసేటటువంటి ప్రకియను ప్రారంభించేందుకు కమిటీ CBI వద్ద నుండి PACL యొక్క ఆస్తుల పత్రాలను సేకరించే పనిలో ఉంది. ఈ లోగా, ప్రజా నోటీసు ద్వారా PACL యొక్క కస్టమర్లకు తెలియజేయడం లేదా సలహా ఇవ్వబడేది ఏమిటంటే;

    (i) దీనికి సంబంధించి కమిటీ నుండి తదుపరి సమాచరం వచ్చేవరకు PACL లిమిటెడ్ యొక్క పథకాలలో వారి యొక్క పెట్టుబడికి సంబంధించిన రికార్డులు/పత్రాలను PACL లిమిటెడ్ లేదా ఏ ఇతర వ్యక్తితో పంచుకోవడం చేయవద్దు; మరియు

    (ii) PACL లిమిటెడ్ లేదా వారి ఆఫీసర్లు/ఏజంట్లు మొదలైన వారికి ఎటువంటి క్రొత్త పెట్టుబడులు పెట్టవద్దు లేదా వాయిదాలకు సంబంధించి చెల్లింపులు చేయవద్దు.

1. నేను PACL యొక్క కస్టమరును. నేను ఏమి చేయాలి?

జ. తేదీ 05.03.2016న జారీ చేయబడిన ప్రజా నోటీసు ద్వారా అసలైన పత్రాలను వారి వద్దే ఉంచుకోవలసిందిగా PACL యొక్క కస్టమర్లను హెచ్చరించడమైనది. కమిటీ ద్వారా కస్టమర్ల వద్ద నుండి క్లెయిముల కొరకు నిర్దిష్ట

ఆహ్వానం వచ్చినప్పుడు వాటిని ఏర్పాటు చేయబడిన కమిటీ లేదా నియమించబడిన అధికారికి ఇవ్వవచ్చు. రీఫండ్ కొరకు క్లెయిమ్ చేయడానికి అసలైన పత్రాలను సమర్పించడం తప్పనిసరి, ఇవి లేకుండా ఎటువంటి రీఫండ్ విన్నపాలు అంగీకరించబడవు.

2. రీఫండ్ కొరకు నా దరఖాస్తును నేను ఎక్కడికి పంపాలి?

జ. PACL యొక్క కస్టమర్ల నుండి క్లెయిములను ఆహ్వానిస్తూ ప్రకటన/ప్రజా నోటీసు మొదలైన వాటి ద్వారా SEBI/కమిటీ కస్టమర్లకు తెలియజేస్తుంది. అటువంటి ఒక ప్రకటన/ప్రజా నోటీసు వచ్చేవరకు అన్ని అసలైన పత్రాలను వారి వద్ద ఉంచుకోవలసిందిగా మరియు వాటిని పంచుకోవడం, బదిలీ చేయడం, ఎవరో ఒక వ్యక్తి/ఏజంట్ మొదలైన వారికి అప్పజెప్పడం చేయవద్దని కస్టమర్లకు సలహా ఇవ్వబడుతుంది.

3. రీఫండ్ కొరకు దరఖాస్తును ఎప్పుడు మరియు ఎక్కడ మరియు ఎక్కడికి పంపాలి?

జ. నిర్దిష్ట సమాచారం అందినప్పుడు, ప్రకటన/ప్రజా నోటీసులో పేర్కొనబడిన/నిర్దేశించబడిన చిరునామా/అధికారి వద్ద నిర్దేశించబడిన పత్రాలతో సహా అప్లికేషన్ ఫర్ రీఫండ్ (ఎఎఫ్ఆర్) ను సమర్పించవలసిందిగా PACL యొక్క కస్టమర్లకు సలహా ఇవ్వబడుతుంది.

4. PACL లిమిటెడ్ యొక్క కస్టమర్ల నుండి SEBI క్లెయిములను ఎప్పుడు ఆహ్వానిస్తుంది?

జ. PACL యొక్క ఆస్తులు అమ్మబడిన తరువాత మరియు తగినంత మొత్తం అందుబాటులో ఉన్నప్పుడు రిఫండ్ కొరకు PACL యొక్క కస్టమర్ల నుండి క్లెయిములు ఆహ్వానించబడతాయి. కమిటీచే నిర్దేశించబడే ఫార్మాటులో ప్రతిఫలాల కొరకు దాఖలు చేయవలసిందిగా కమిటీ కస్టమర్లను ఆహ్వానిస్తుంది.

5. నా స్కీముకు మెచ్యూరిటీ తేదీ ఇప్పటికే గతించి పోయింది మరియు నా పెట్టుబడి కొరకు ప్రత్యామ్నాయ పరికరాలను/స్కీములను అందించేందుకు PACL ఏజెంట్లు సిద్ధంగా ఉన్నారు, దయచేసి నేను ఏమి చెయ్యాలో నాకు సలహా ఇవ్వండి.

జ. అసలు పత్రాలను అట్టిపెట్టుకోవలసిందిగా మరియు అడిగినప్పుడు రిఫండ్ కొరకు వాటిని సమర్పించవలసిందిగా సలహా ఇవ్వబడుతుంది. ప్రస్తుతం ఉన్న పెట్టుబడుల నుండి వారి యొక్క ఇతర స్కీములు ఏవైనా ఉన్నట్లయితే వాటికి మారడం కొరకు ఎవరైనా వ్యక్తి, PACL లేదా వారి ఏజెంట్లతో సహా ఎవరి నుండి ఎటువంటి ఒత్తిడికి తలొగ్గవద్దని సలహా ఇవ్వడమైనది. PACL యొక్క ఆస్తులను అమ్మిన తరువాత నిజమైన PACL లిమిటెడ్ పెట్టుబడిదారులకు తిరిగి చెల్లింపులను చేయవలసిందిగా గౌరవనీయ అత్యున్నత న్యాయస్థానం కమిటీను నిర్దేశించింది. పైన చెప్పిన ఆదేశం నుండి పక్కకు తప్పుకోవడానికి ఎవరైనా వ్యక్తి ప్రయత్నిస్తే అది అత్యున్నత న్యాయస్థానం యొక్క ఆదేశాన్ని ఉల్లఘించినట్లవుతుంది మరియు అందుచేత అది సమర్ధనీయం కాదు.

6. ఈ లోపు నేను ఏమి చేయాలి?

జ. SEBI/కమిటీచే విడుదల చేయబడిన పత్రికా విడుదల/ప్రకటన మొదలైన వాటి కొరకు మీరు వార్తాపత్రికను గమనిస్తూ ఉండవచ్చు. దానితో పాటుగా మీరు SEBI వెబ్సైట్ www.sebi.gov.in. ను కూడా గమనిస్తూ ఉండవచ్చు లేదా క్రింద ఇవ్వబడిన టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ 1800 266 7575 లేదా 1800 22 7575 ద్వారా సంప్రదించవచ్చు.